17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 16 జూలై 2024 | పేజీలు 9




# చలనం లేదు!!



ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న అవినీతికి అడ్డు లేదు. ఎటు చూసినా నిర్లక్ష్యం పెద్ద ఎత్తున కనిపిస్తోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోజువారిగా కథనాలు వస్తున్న ఉన్నతాధికారుల మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యానికి బలవుతున్న ప్రాణాలు సైతం వారి ఆత్మఘోషను వెల్లడిస్తున్న అధికారులు మాత్రం ఎలాంటి చలనం రావడం లేదు.

## భ్రష్టు పట్టిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

**ఉన్నతాధికారి నిర్లక్ష్య వైఖరితో తీవ్ర ఇబ్బందులు**

**వరుస కథనాలు వస్తున్నా చలించని వైనం**

### కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న వైద్యులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న కనీసం పట్టించుకోవడం లేదంటూ తీవ్రస్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. అవుట్ పేషంట్ కోసం వచ్చే వారి వైద్య సేవలు అధోగతిగా మారాయని అధికారులు వైద్యులు కనీస చర్యలు తీసుకోవడం లేదంటూ తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి రెండు గంటల వరకు మధ్యాహ్నం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు విధులలో ఉండాల్సిన వైద్యులు కనీసం ఉండడం లేదంటూ తీవ్రంగా మండిపడుతున్నారు. ఉన్నతాధికారి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆయన మూస ద్వారా నీతో ఈ వ్యవహారం ఇంత దారుణంగా కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యానికి పలువురు బలి అయినా ఆయా అంశాలకు సంబంధించి కనీస చర్యలు తీసుకోలేదని దీంతో వ్యవహారం మరింత దిగజారిపోయిందంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు.



03

ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగుతున్న జిల్లా ఉన్నతాధికారులు వాటి గురించి కనీసం పట్టించు కోవడం లేదంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యం నీడన అవినీతి అడుగడుగునా కొనసాగుతోందని తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం రచ్చకెక్కిన నేపథ్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఆకస్మికంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆయన వైద్యుల తీరుపై ఉన్నతాధికారి వ్యవహారంపై తీవ్రంగా మండిపడ్డారు.



## సమస్యలు పరిష్కరించి ప్రగతి సాధించాలి..

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ప్రభుత్వ శాఖల్లో ఉన్న సమస్యలను అధిగమించి ప్రగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ చేతన్ జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి 265 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్య రేఖ, డిఆర్డిఏ పిడి నరసయ్య, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రద్ధ, అంకిత భావంతో పనిచేసి జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. పనిచేద్దాం - లక్ష్యాలు సాధిద్దాం అన్నారు.

మిగతా 2లో





**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో**

## దయనీయం

రోజురోజుకు పెరుగుతున్న డయేరియా కేసులు

04

## జిల్లాను హరిత అనంతగా తీర్చిదిద్దుదాం

**ఉద్యోగుల సహకారంతో హరిత అనంత**

**ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి**

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం హరిత అనంత ప్లాంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఆవరణంలో జరిగిన ప్లాంటేషన్ ప్రోగ్రాంలో జిల్లా కలెక్టర్ మొక్క నాటి నీరు పోశారు. అలాగే జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఈబి. దేవి, ఇతర అధికారులతో పాటు కార్యాలయ సిబ్బందితో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని, ఆ మొక్క సంరక్షణ కూడా స్వీకరించి అవి పెరిగి పెద్దయి మహా వృక్షాలు కావడానికి

02



**త్వరితగతిన సమస్యలకు**

## పరిష్కారం చూపించాలి

04



**ప్రజా ఫిర్యాదుల**

## పరిష్కార వేదిక కు 106 పిటీషన్లు

**జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ పిటీషన్లను స్వీకరించిన అదనపు ఎస్పీలు**

08

## అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలో మిగులు సీట్ల భర్తీపై స్పష్టత ఏది ?

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**

ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా 16 గురుకుల పాఠశాలల్లో 2024-24 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో మిగులు సీట్ల భర్తీపై స్పష్టత పై గందరోగళం నెలకొంది. ఇప్పటికే గురుకుల పాఠశాలల్లో మూడవ విడత కౌన్సిలింగ్ ద్వారా బ్రాగ్ సెట్లో



విద్యార్థుల మెరిట్ ఆధారంగా ఐదవ తరగతి సీట్ల భర్తీ జరిగింది. ఇంత వరకు సీట్ల భర్తీ పారదర్శకంగా జరిగింది.

మిగతా 2లో



## అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాళ్లు అందజేయాలి

**• జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ • ముగ్గురు విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాళ్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**

**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ముగ్గురు విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాళ్ల (ఆర్టిఫిషియల్ లెగ్స్)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పంపిణీ చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పుట్లూరు మండలం కందిగోపుల గ్రామానికి చెందిన వెంకట రామయ్య, ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన ఓబులమ్మ, గుత్తి ఆర్ఎస్ కు చెందిన భాగ్యమ్మ అనే ముగ్గురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి 3 వేల రూపాయలు విలువ చేసే కృత్రిమ కాళ్లను మరియు వెయ్యి రూపాయలు విలువచేసే చేతి కర్రలను జిల్లా కలెక్టర్ వారు కూర్చున్న చోటుకే స్వయంగా వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 4లో

# సమస్యలు పరిష్కరించి ప్రగతి సాధించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రాథమిక రంగాలు, ఇంజినీరింగ్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సిన అంశాలపై శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.జిల్లాలో ఎటువంటి బాధాకర సంఘటనలు జరగకుండా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని పనులు చేపట్టాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు వారానికి ఒక్కరోజు అనగా శుక్రవారం సచివాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రులు తనిఖీలు చేసి, సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో మీ మాతృ శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్షించుకోవాలని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 9.30 నుండి10.30 లోపు, చివరి శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో సమస్యలపై రాండమైజేషన్ పై చర్చించడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలని ఆదేశించారు. అందరూ హెచ్ఓడీలు సమావేశాలు వారానికి ముందు తెలియజేయాలని ఆగస్టు నెల రెగ్యులర్ కోఆర్డినేషన్ సమావేశాన్ని సంబంధిత విభాగానికి జూలై చివరవారంలో తెలియజేయాలని, రాష్ట్ర స్థాయి సమావేశానికి నెలకు ముందే తెలియజేయాలన్నారు. ఆయా హెచ్ఓడీలు పిజిఆర్ఎస్ పోర్టులలో చూడనీ అన్ని కేసులను క్లియర్ చేయాలని, ప్రముఖులు జిల్లాలో పర్యటించినప్పుడు ఆయా హెచ్ఓడిలు ,పిపిటి లను సిద్ధం చేసుకోవాలని ఆయా హెచ్ఓడి లు సంబంధిత మాతృ విభాగాల కోసం సుమారు 5-10 స్థలాలను సందర్శించాలని పేర్కొన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన అంశాలపై మీరు అవగాహన కలిగి ఉండాలని. మీ మీ శాఖలలో కింద స్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేసుకొని శాఖపై ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండి ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. రాబోవు జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశాల్లో మీ మీ శాఖపై ఎలాంటి సమస్యలు ఉన్నాయో వాటిని ఎలా అధిగమించాలో క్షుణ్ణంగా తెలిసి ఉండాలని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన ప్రతి ఒక్కరు జాబ్ చార్ట్ పై డివిజన్లలో ,మండల స్థాయిలో, అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయం నందు సిబ్బంది ఆధ్వర్యంలో 24ఐ7 కాల్ సెంటర్ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జిల్లా వైద్య శాఖ అధికారిని ఆదేశించారు.

### అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతుల జాబితా సిద్ధం చేయండి:-

మీకోసం కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు వికలాంగులు పలు సమస్యలు తీసుకువచ్చారు. గణేష్, కదిరికి చెందిన వికలాంగుడు పెన్షన్ మంజూరు కొరకు,కదిరికి చెందిన రమేష్ 31 వార్డులో నివసించున్నారు. 6000 రూపాయలు పెన్షన్ పొందుతున్నానని 90 శాతం వికలాంగుత్వం కలిగి ఉన్నానని పేర్కొన్నారు. ఈ అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో సదర్ క్యాంప్ ఏర్పాటు చేసి అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతుల జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదికలు అందజేసి వారికి రావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, వికలాంగుల సంక్షేమ శాఖ సూపరెంటెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలి

### - నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించండి.. సాకే హరి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిరుపయోగంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలోని మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ని కలిసి ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లకు వెంటనే నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో ఒక్క పైసా నిధులు మంజూరు కాక ఖాళీగా దర్శనమిస్తున్న ఎస్సీ,ఎస్టి కార్పొరేషన్లకు తక్షణం నిధులు మంజూరు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వమైన ఎస్సీ,ఎస్టీ సంక్షేమ పథకాలను తిరిగి ప్రవేశపెట్టి దళిత గిరిజనులను ఆదుకోవాల న్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీ కాలనీలో అభివృద్ధి,సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు పెట్టాలన్నారు. ఇప్పటికే ఎంతో నష్టపోయామని తిరిగి నిధులు పథకాలు పొందడానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మీనారాయణ, రామకృష్ణ నారాయణస్వామి,ఓబులేసు రమేష్,ప్రకాష్ పాల్గొన్నారు.



## కడుపునొప్పి తాళలేక యువతి ఆత్మహత్య

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దొన్నికోట గ్రామానికి చెందిన వడ్డే శ్రావణి (18 )కడుపు నొప్పి తాల లేక ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేస్తుందని తండ్రి వీరనారాయణ పోలీసుల కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొ న్నారు. వివరాలు ఇలా ఉన్నాయి గోరంట్ల గ్రామానికి చెందిన అరుణ కుమార్ 8 నెలల క్రితం శ్రావణి కి వివాహమైంది. కొన్ని రోజులుగా కడుపు నొప్పి తో బాధపడు తోందని అది భరించ లేక ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్ప డినట్లు తెలిపారు. మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శివ పంచ నామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

## ఘనంగా మొహరం వేడుకలు

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మోహరం వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయా మకాణాలలో పీర్లు కొలువుదీరాయి. భకులు భక్తి శ్రద్ధలతో చక్కెర చదివింపులు చేపట్టి మొక్కులు తీర్చుకుంటున్నారు. హిందూ ముస్లిం మతసామరస్యానికి మోహరం వేడుకలు నిదర్శనంగా నిలుస్తున్నాయని మొహర్రం పండుగ సందర్భంగా ముస్లింలందరూ పీర్లను కూర్చొబెడతారు. తొలి రోజు నుండి పది రోజుల వరకు వివిధ రకాల అలంకరణలు, ప్రార్థనలు చేస్తారు. ఈ పీర్లను కేవలం ముస్లిములే కాదు.. హిందువులు కూడా పూజిస్తారు. ఈ సందర్భంగా చాలా మంది బెల్లంతో తయారు చేసిన తీపి పదార్థాన్ని, అలాగే రొట్టెలను సమర్పించుకుంటారు. అనంతరం పదో రోజున పీర్లను ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సమయంలో హజరత్ ఇమామ్ హుస్సేన్ కు గుర్తుగా పంజా(ప్రతిమ)లను ఊరేగించి తమ సంతాపాన్ని తెలియజేస్తారు. దీనికి ముందు అగ్నిలో కూడా



నడుస్తారు. ఆ సమయంలో వారి పాదాలకు ఏ చిన్న గాయం కూడా అవ్వదు. ఇదంతా అల్లాహ్ మహిమే అని ముస్లిం పెద్దలు చెబుతారు. ఇలాంటి ఆచారాన్ని పూర్వకాలం నుండి నేటి ఆధునిక కాలంలోనూ ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. మోహరం వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ రాజశేఖర్రెడ్డి తగిన చర్యలు తీసుకుంటున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం



అనంతపురం విద్య మేజర్ న్యూస్: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పుట్టినరోజు సందర్భంగా సోమవారం జిల్లా సర్వజన ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్.నాగభూషణం, జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ సంఘంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలకు నాయకత్వ లక్షణాలు నేర్పిన వ్యక్తి అన్నారు. అంతేకాకుండా బీసీ కులగణన జరపాలని ఢిల్లీ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తూ.. పార్లమెంట్ ముట్టడికి పలుసార్లు యత్నించారన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మద్దతు తెలుపుతూ.. బీసీల్లో చైతన్యపరిచి బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల్లోకి బీసీలను చేర్చడానికి కృషి చేశారన్నారు. అలాగే వందకు పైగా నియోజకవర్గాల్లో పర్యటించి కూటమి విజయం కోసం బీసీలను చైతన్యవంతులను చేశారన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు జశ్వంత్, జిల్లా యువజన అధ్యక్షులు చిట్రా నాగరాజు, సగర సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సగర శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, నాయకులు బండి కాశీ, సంతోశ్, కొడికి మధు, బాలకృష్ణ, శివ రుద్రయ్య, పవన్, రాజ్కుమార్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టియు కార్యవర్గ సమావేశంను జయప్రదం చేయండి..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం నేను రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఈనెల 17వ తేదీన జిల్లా ఎస్టియు మొదటి కార్యవర్గ సమావేశము ఉదయము 10 గంటలకు ప్రారంభం అగును .ఈ సమావేశానికి ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. సాయి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అనంతపురం జిల్లా ఇన్చార్జి రాష్ట్ర సహాయ అధ్యక్షులు సీ .నాగరాజు హాజరు కారున్నారు. కావున అనంతపురం జిల్లా నలుమూలల నుండి ఎస్టియు నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు.

## నేటి నుంచి విఠోబాస్వామి బ్రహ్మోత్సవాలు



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని రంగ సుభేఫిర్కా భగవాన్దాస్ విఠోబస్వామి దేవాలయం లో ఈనెల 16నుంచి 22వ తేదీ వరకూ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తు న్నట్లు ఆలయ ఈఓ క్రిష్ణయ్య సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మొదటిరోజు 16న మంగళవారం మహాగణపతి పూజ, నవగ్రహ ఆహ్వానము, అభిషేకములు, శ్రీ లక్ష్మీ వ్రతము, 17న గరుఢ వాహన సేవ, 18న హంసవాహన సేవ, 19న హనుమ వాహన సేవ, 20న ఐరావత వాహన సేవ, మధ్యాహ్నం శ్రీవారి కళ్యాణోత్సవము, 21న శ్రీ వారి బ్రహ్మ రథోత్సవము, 22న అశ్వవాహనసేవ, వసంతోత్సవము నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలకు భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రు లవ్వాలని ఆయన కోరారు.

## ఐదవ తరగతిలో మిగులు సీట్ల భర్తీపై స్పష్టత ఏది ?

▸▸ మొదటి పేజీ తరువాయి

అయితే ఉమ్మడి జిల్లాలోని అంబేద్కర్ గురుకులాల్లో ఐదవ తరగతిల్లో ఖాళీ సీట్లను గుర్తించి నాల్గోవ విడత కౌన్సిలింగ్ నిర్వహించి తదుపరి మెరిట్ ఆధారంగా భర్తీ చేస్తామని డీసీవో అనేక సార్లు చెబుతూ వచ్చారు. కాని ఇంత వరకు మూడవ విడత కౌన్సిలింగ్ తరువాత జిల్లాలో గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ఎన్ని ఖాళీ సీట్లు ఎన్ని గుర్తించారు, వాటిని ఎలా భర్తీ చేస్తారనేది దానిపై ఎక్కడ అధికారిక ప్రకటన చేయలేదు. ఉమ్మడి జిల్లాలోని అంబేద్కర్ గురుకులాల్లో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీకి బాల, బాలికలకు నాల్గోవ విడత కౌన్సిలింగ్ ఈనెల 16న కౌన్సిలింగ్ బి.పప్పూరు పాఠశాలలో నిర్వహిస్తామని డీసీవో అధికారిక ప్రకటన ఇచ్చారు.

అయితే ఐదవ తరగతి సీట్ల భర్తీలో ఎన్ని ఖాళీ సీట్లు ఉన్నాయని డీసీవో అధికార ప్రకటన చేయకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది కూడా జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్ల భర్తీపై అనేక విమర్శలు రావడంతో అప్పటి జిల్లా కలెక్టర్ ప్రత్యేక విచారణ జరిపించారు. మరలా ఈ ఏడాది సంవత్సరంలో కూడా అంబేద్కర్ గురుకులాల్లో సీట్ల భర్తీ కూడా 5, 11 తరగతుల్లో సీట్ల భర్తీపై అనేక ఆరోపణలు వస్తున్నాయి.

అంబేద్కర్ గురుకులాల్లో సీట్ల భర్తీ జిల్లాలో పారదర్శకంగా, మెరిట్ ఆధారంగా భర్తీ చేశారా? లేదా రాజకీయ సిఫార్సులు, ప్రజా సంఘాల సిఫార్సులకు పెద్దపీట వేసి సీట్ల భర్తీ చేశారా, మెరిట్ ఉన్నా విద్యార్థులకు సీట్ల భర్తీలో అన్యాయం జరిగిందా అనేది ఆధారాలతో సహా సూర్య మేజర్ న్యూస్ త్వరలోనే వెలుగులోకి తెస్తుంది.

## జిల్లాను హరిత అనంతగా తీర్చిదిద్దుదాం

▸▸ మొదటి పేజీ తరువాయి

బాధ్యత తీసుకోవాలన్నారు. తద్వారా జిల్లా హరిత అనంతగా కావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాల ఆవరణంలో మొక్కలు నాటించాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. నేను ఈరోజు డిఎంహెచ్ఓ కార్యాలయం ఆవరణం లో మొక్కను నాటుతున్నాను. ఈ మొక్కను శ్రద్ధగా పరిరక్షిస్తానని, ప్రతిరోజు నీరు పోసి మహా వృక్షం అయ్యేందుకు నిరంతరం శ్రమిస్తానని, నా బిడ్డలతో సమానంగా నేను నాటిన ఈ మొక్కలను కాపాడుతానని, నేను ఈ మొక్కల యొక్క ఫలాలను దేశానికి చేకూరేలా చేస్తానని మనసా వాచా కర్మనా ప్రమాణము చేస్తున్నాను అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. సుజాత, డా.యుగంధర్, డా.అనుపమ, డా.నారాయణస్వామి, డా. రవిశంకర్, డా. గంగాధర్ రెడ్డి, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజా మనోహర్ రావు, జిల్లా మలేరియా అధికారి ఓబులు, స్టాటిస్టికల్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, ఆఫీస్ సూపరింటెండెంట్స్ విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, సురేష్ కుమార్, పవన్, కమలాకర్ రాజు, లక్ష్మన్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బెలుగుప్పలో ఘనంగా పెద్ద సరిగెత్తు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో మత సామరస్యానికి ప్రతీక అయినా మొహరం వేడుకల్లో భాగంగా సోమవారం పెద్ద సరిగెత్తు నిర్వహించారు. పీర్ల చావిడి లో వన్నూరు స్వామి పీర్ల దేవునితో పాటు మిగిలిన పీర్ల దేవలకు ముజావర్లు పూజలు చేసి చెక్కర చదివింపులు చేశారు. అంతేగాక వన్నూరు స్వామికి మొక్కుబడి ఉన్న భక్తులు వారి పిల్లలకు చక్కెరతో చదివింపులతో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది, మొక్కుబడి ఉన్నవారు అగ్నిగుండంలోకి కట్లు, మొద్దులు, చెట్లు వేసి మొక్కలు తీర్చుకున్నారు, సోమవారం పెద్ద సరిగెత్తు కార్యక్రమంలో భాగంగా తప్పట్లతో భక్తులు (పానకాలతో) పీర్ల చావిడి కు పోయి పీర్ల దేవుళ్లకు చదివింపులు, పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున పీర్ల దేవుళ్ళు పురవీధుల గుండా మేళతాళాలతో, తప్పెట్లతో భక్తుల నడుమ తిరిగి అనంతరం అగ్నిగుండ ప్రవేశం నిర్వహిస్తారు. మంగళవారం దేవుళ్ళు జలదికి వెళ్లే కార్యక్రమంతో మొహరం వేడుకలు ముగుస్తాయని ముజావర్లు తెలిపారు.

# చలనం లేదు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఒకరి విధులలో మరొకరు కలగజేసుకుని ఆసుపత్రి వ్యవహారాన్నంత రోడ్డుకు ఈడుస్తున్నారని దీంతో ఆసుపత్రి గౌరవ ప్రతిష్టలు పూర్తిగా మంట కలిసి పోయాయంటూ తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రధాన అత్యవసర వైద్య విభాగాలలో వైద్యం అంతంత మాత్రమే అందుతుందని నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు కనీసం ఆ వైపుకు కూడా చూడడం లేదంటూ వాపోతున్నారు. వీటికి తోడు కేవలం కాగితాలకే పరిమితమైన ఆర్డర్లు ఒకపక్క నిలిచాయి. ప్రతివారం ప్రతిరోజు ఆయా విభాగాలకు చెందిన ఉన్నత వైద్యులు పర్యవేక్షణ జరపాల్సి ఉండగా వారే విధులలో ఉండరు ఇంకా పర్యవేక్షించేది ఎలా అంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. వ్యవహారం మొత్తం దిగజారిపోయిన ఉన్నతాధికారి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ వ్యవహారం రోజువారిగా మారిపోయిందంటూ తీవ్రంగా మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవ చూపాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పై నిఘా ఉంచాలని కోరుతున్నారు.

### టెంకాయలు వేలం నిర్వహించిన

## ఎండోమెంట్ అధికారి



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మురిడి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవస్థానంలో టెంకాయల చిప్పలు వేలం ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రాణి మరియు ఎండోమెంట్ అధికారి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. టెంకాయల వేలంలో 11మంది సభ్యులు ఒక్కొక్కరు 1000రూపాయలు డిపాజిట్లు చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. ఇందులో రామాంజనేయులు మూడు లక్షల 83 వేల రూపాయలు, టెంకాయలు వేలం పాడి దక్కించుకోగా, మరొకరు టెంకాయల చిప్పలు కొరకు జై రామ్ అనే వ్యక్తి ఒక లక్ష 11వేల రూపాయలు. టెంకాయ చిప్పల కోసం వేలంపాటి దక్కించుకున్నట్లు ఎండోమెంట్ అధికారి నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎంపీటీసీ గంగాధర్, సర్పంచ్ గంగన్న, గ్రామ ప్రజలు, డి హీరేహాల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని బ్రహ్మసముద్రం నుండి ఎర్రగుంట రోడ్డు వరకు ఆగిన మొక్కల నాటే పనులను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో గూడెన్న తెలిపారు. ఎర్రగుంట నుండి బ్రహ్మసముద్రం మూడు కిలోమీటర్ల వరకు మొక్కలు నాటడానికి గుంతలు త్రవ్వి మొక్కలకు చుట్టూ కంచె ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలను ఎవరైనా తొలగించినట్లు తెలిస్తే వారిపై చెరువు చేపడతామన్నారు. ఈసారి మొక్కలు నాటే కార్యక్రమం పగడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమం పై సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు.

### మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం...

# మనందరి బాధ్యత

#### వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యతగా భావించాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. వన మహోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణములో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. మొక్కలు నాటడంతో పర్యావరణ పరిరక్షణతో పాటు కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందని చెప్పారు. మొక్కల సంరక్షణతో వృక్ష సంపద పెరుగుతుందని, దీంతో పచ్చదనం సంతరించుకొని వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలిపారు. వాతావరణ సమతుల్యతకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి. షఫీ, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, సిఓ భగవాన్ దాస్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## జీడిపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ముద్ద చర్మవ్యాధి టీకాలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి జీడిపల్లి గ్రామాలలో పశు వైద్య సిబ్బంది చేత బొబ్బచర్మ వ్యాధికి సోమవారం టీకాలు వేయడం జరిగింది. అనంతరం డాక్టర్ రమేష్ మాట్లాడుతూ బొబ్బ శర్మ వ్యాధి లేదా ముద్ద చర్మ వ్యాధి సామూహిక నివారణ కార్యక్రమంలో భాగంగా పశు వైద్య సిబ్బంది బ్రాహ్మణపల్లి గ్రామం నందు 126 పశువులకు మరియు జీడిపల్లి గ్రామం నందు 330 పశువులకు ముద్దచర్మ వ్యాధి టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ పశు సంవర్ధక సహాయకులు మారుతి, రవికుమార్, ఎర్రిస్వామి, అనిల్, విజయ్ కుమార్, సుధాకర్ నాయక్, మారుతి, ఎర్రి స్వామి, సుదర్శన్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### అట్టహాసంగా బీసీ నేత కేసన శంకరరావు జన్మదిన వేడుకలు

#### రక్తదానం చేసిన యువత



అనంతపురం విద్య మేజర్ న్యూస్: బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పుట్టిన రోజు వేడుకలు అట్టహాసంగా జరిగాయి. సోమవారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు భాస్కరబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం సాయినగర్‌లోని దీపు బ్లడ్ బ్యాంకులో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, పలువురు యువత రక్తదానం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. బీసీల రాజ్యాధికారం కోసం ఈ వయస్సులో కూడా పరితపిస్తుండటం అభినందనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలను చైతన్యవంతం చేడయమే కాకుండా, వారిలో నాయకత్వ లక్షణాలను సైతం పునికిపుచ్చుకునేలా బీసీలను తయారు చేస్తున్నారన్నారు. డిల్లీ వేదికగా బీసీ కులగణన జరపాలని అనేకసార్లు కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్ ముట్టడికి సైతం వెనుకాడబోలేదన్నారు. అలాంటి నాయకుని పుట్టినరోజు రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. బీసీల అభ్యున్నతి కోసం పోరాడుతున్న కేసన శంకరరావు ఆయురారోగ్యాలతో, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాయలసీమ అధ్యక్షుడు వాల్మీకి హరి, రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి అనిల్, ఈడగ సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ గౌడ్, ఈడగ సంఘం నాయకులు స్వరూప్ బాబు, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు బెస్త వెంకటేష్, బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ గౌడ్, బిసి విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ్ కుమార్, భరత్, బీసీ యువజన నాయకులు కిరణ్, అంకె తేజ, తలారి గణేష్, వంశీ, హర్ష, గౌతమ్, తోసిఫ్, శోభన్ బాబు, ముఖేష్, ఆది, ఫయాజ్, సంఘ నాయకులు పాల్గొన్నారు.




### పుట్టుకతో వచ్చే లోపాలపై

## విద్యార్థులకు అవగాహన

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పుట్టుకతో వచ్చే లోపాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ తేజస్వి తెలిపారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కమలపాడు తండా ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ తేజశ్రీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్టుకతోనే పిల్లలకు అనుకోని లోపాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుందని డాక్టర్ తేజస్వి తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా జన్యు లోపం, గ్రహణ మొర్రి, గుండెపోటు, రక్తహీనత, దృష్టి, వినికిడి లోపం, చర్మవ్యాధులు లాంటి లోపాల పట్ల విద్యార్థులకు ఆరోగ్య విద్యా బోధన చేశారు. డెంగ్యూ, మలేరియా, అతిసార, డయేరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులు సోకకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుశీలమ్మ, ఏఎన్ఎం భ్రమరాంబ, హెల్త్ అసిస్టెంట్ గణే నాయక్, ఎంఎల్‌హెచ్‌పి అనురాధ, ఆశా కార్యకర్తలు గౌతమి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల తనిఖీ

నల్లమాడ, మేజర్ న్యూస్: జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి సోమవారం మండ లంలోని గురుకుల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ని పాఠ శాలలో వంట గదులు, కాయగూరలు, మూత్ర విసర్జన గదులు తోపాటు పిల్లలకు మెనూ ప్రకారం భోజనం చెక్కిలు గుడ్లు తదితర వాటిని సక్రమంగా అందిస్తున్నారా? లేదా? అన్న విషయాలను విద్యా ర్థులతో అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యాబోధన ఎలా చేస్తున్నారు అన్న విషయం కూడా విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సదుపాయాలను విద్యార్థులు అందిం చాలని ప్రిన్సిపాల్ వార్డును ఆదేశించారు. ఉపాధ్యాయులు సమ యపాలన పాటించి పదవ తరగతిలో విద్యార్థులకు ఇప్పటి నుంచే ప్రత్యేక క్లాసులో తీసుకొని విద్య బోధన అందించాలని వారికి ఆదేశించారు డీఈఓ వెంట మండల విద్యా శాఖ అధికారి వేమ నారాయణ, ప్రధానోపాధ్యాయుడు సతీష్, ఉపాధ్యాయు లను ఉన్నారు.

## గుండె పోటుతో రైతు మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలోని జొన్న ల కొత్తపల్లి కి చెందిన రెడ్డిపల్లి నాగన్న గుండె పోటుతో ఆదివారం రాత్రి స్వగృహం నందు మృతి చెందారు. మృతునికి భార్య మేర మ్మ, కుమారుడు నారాయ ణస్వామి ఉన్నారు. రైతు నాగన్నకు బ్యాం కులో రూ. 4 లక్షలు, ప్రవేటు అప్పులు రూ.9 లక్షలు వరకు ఉన్నా యి. రైతుకు ఏడు ఎకరాలు వ్యవసాయ భూమి ఉంది. రెండు బోర్లు ఉండగా ఒక బోరలో నీళ్లులేక పని చేయలేదు. దీంతో అప్పులు భారమై, అప్పులు బాధ తాళ లేక తీవ్ర మనోవే దనకు గురై రైతు మృతి చెందినట్లు కుటుంబం సభ్యులు తెలిపారు. గుండెపోటుతో మృతి చెందిన రైతు కుటుం బాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన బిజెపి ఉరవకొండ ఇన్చార్జి కొనకొండ్ల రాజేష్



**కూడేరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆర్థిక వాణిజ్య పన్నుల శాఖ మంత్రి గా పయ్యావుల కేశవ్ బాధ్యతలు తీసు కున్న శుభ సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్ అమరావతిలో మంత్రి పయ్యావుల కేశవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని.. రైతాంగానికి సాగు, తాగునీరు అందేలా చర్యలు తీసుకొని చెరువులను నీటితో నింపాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం లో ఉరవకొండ నియోజకవర్గం ఏ విధంగానో అభివృద్ధి చెందలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున ఉరవకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లా డుతూ.. ఉరవకొండ నియోజకవర్గం లోని ప్రతి మండలాన్ని అభివృద్ధి చేస్తానని.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని కేశవ్ పేర్కొన్నారు.



## అనంత ఐకాన్ బాస్కెట్బాల్ క్రీడాకారుడు ద్వారకానాథ్ రెడ్డికి ఘన స్వాగతం...

### గజమాలతో సత్కరించిన అభిమానులు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి అనంత ఐకాన్ స్టార్ గా ఎదిగిన ద్వారకానాథ్ రెడ్డికి అనంతలో ఘన స్వాగతం లభించిం ది. శ్రీలంకలో జరిగిన భారత్ శ్రీలంక బాస్కెట్బాల్ పోటీల్లో భారత్ తరపున హరి అఖండ విజయం సాధించాడు. ద్వారకానాథ్ రెడ్డి అనంతపురం వచ్చిన సందర్భం గా క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ద్వారకానాథ్ రెడ్డిని గజమాలతో సత్కరిం చారు. మరో ఊరు టోల్గేట్ నుంచి అనంతపురం ద్వారకానాథ్ రెడ్డి ఇంటి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్లాట్ టవర్ కూడలిలో పూలమాలలు వేసి సన్మానిం చి, అభినందించారు. ఈ సందర్భంగా ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ.. భారత్ తరపున ఆడి బాస్కెట్ బాల్ లో విజయం సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. మరిన్ని విజయాలు సాధించి దేశానికి అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకొస్తానని ద్వారకానాథ్ రెడ్డి పేర్కొన్నారు. తనను ప్రోత్సహిస్తున్న తల్లిదం డ్రులు కుటుంబ సభ్యులు, కోచ్ లు, సహచర క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలిపారు.



## పీర్ల స్వాములకు ఒడిబియ్యం సమర్పణ...

### బళ్లారి అనిల్ కుమార్ ఇంటి నుండి ఇవ్వడం ఆనవాయితి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:**

అనంతపురం నారాయణపురంలో మొహరం వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న పీర్ల స్వాములకు బళ్లారి వారి ఇంటి నుండి ఒడిబియ్యం సమర్పించడం ఆన వాయితిగా వస్తోంది. ఈ క్రమంలో బళ్లారి అనిల్ కుమార్ కుటుంబ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో పీర్ల స్వాములకు ఒడిబియ్యాన్ని సమర్పిం చారు. తమ ఇంటి నుండి ఒడిబియ్యాన్ని సమర్పించే అవకాశం తమకు కలగడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు బళ్లారి అనిల్ కుమార్ పేర్కొన్నారు.

## కృత్రిమ కాళ్లు అందజేయాలి

▸▸ **మొదటి పేజీ తరువాయి** అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాళ్లు అందజేసేందుకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వికలాంగుల సంక్షేమ శాఖ ఎడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన సమస్యలకు పరిష్కారం చూపించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 380 అర్జీలను స్వీకరించడం జరిగింది. అక్కడికక్కడే జిల్లా అధికారులతో మాట్లాడి అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల విషయమై జిల్లా అధికారులంతా ప్రత్యేక దృష్టి సారించి వాటిని ఎలా పరిష్కరించాలో దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపించాలన్నారు. సమస్యలను స్వయంగా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా, మండల స్థాయి అధికారులు ఖచ్చితం గా హాజరుకావాలన్నారు. అధికారులు అనుమతి తీసుకుని సెలవులు పెట్టుకోవాలని, అందరూ క్రమశిక్షణతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతివారం అర్జీదారులు తగ్గుతున్నారా, పెరుగుతున్నారా అనేది పరిశీలించా లని, ఏ శాఖ పరిధిలో ఎవరికి ఎన్ని అర్జీలు వచ్చాయనే దానిపై రిపోర్టులను అందించాలన్నారు. ఎక్కువ అర్జీలు వచ్చిన కార్యాలయాలను తాము తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. అర్జీలు ఎక్కువ ఎందుకు వచ్చాయి అనే దానిపై పరిశీలించాలని, ఎక్కడ సమస్య ఉందో పరిశీలించుకుని అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని స్టాండర్డ్ అర్జీలపై స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్లు (ఎస్ఓపి) కరదీపికలను తయారు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, పాఠశాలల్లో సీట్లు, విద్యార్థుల ట్రాన్స్ఫర్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం, జాబ్ కావాలి, తదితర అంశాలకు సంబంధించి ఎస్ఓపిలను వెంటనే సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ల్యాండ్, సివిల్ సప్లైస్, అగ్రికల్చర్, హార్టికల్చర్, తదితర శాఖలకు సంబంధించి జాయింట్ కలెక్టర్ పర్యవేక్షిస్తారని, విద్య, సర్వ శిక్ష అభియాన్, ఆర్డబ్ల్యూఎస్, వెల్ఫేర్ శాఖలకు సంబంధించి జిల్లా పరిషత్ సీఈవో, మెప్మా, అర్బన్ పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ శాఖలు, హెచ్ఎల్సి, హెచ్ఎన్ఎస్ఎస్ తదితర శాఖలు నగరపాలక సంస్థ కమిషనర్, డిజాస్టర్ మేనేజ్మెంట్, పబ్లిక్ గ్రీవెన్స్, తదితర శాఖలకు సంబంధించి డిఆర్ఓ పర్యవేక్షిస్తారని, వారు ఆయా శాఖల వారీగా వచ్చే 72 గంటల్లోగా వారి పరిధిలోని ప్రభుత్వ పథకాలు, పీఎం ముద్ర, నెడ్ క్యాప్, అన్ని రకాల పథకాలపై సమావేశాలు నిర్వహించి రోజువారీగా రిపోర్టులను అందజేయాలన్నారు.

వచ్చే వారంలో ఎంఈఓలతో టీంలను ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేయించాలని, వాటిలో లోపాలను గుర్తించాలని డిఈఓని ఆదేశించారు. అధికారులంతా చిత్తశుద్ధితో తమ బాధ్యతలను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్డిసి శిరీష, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజారావు, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, డిఈఓ వరలక్ష్మి, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, హార్టికల్చర్ డిడి ఫిరోజ్ఖాన్, సెబ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఎల్డిఎం నర్సింగ్ రావు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, డీఎస్ఓ శోభారాణి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, సర్వే ఏడి రూప్ల నాయక్, చేనేత జౌళి శాఖ ఏడి అప్పాజీ, మార్కెటింగ్ ఏడీ చౌదరి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దయనీయం

### రోజురోజుకు పెరుగుతున్న డయేరియా కేసులు

### బెడ్లు లేక రోగుల అవస్థలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దయనీయ పరిస్థితి నెలకొంది. రోజురోజుకి డయేరియా కేసులో అధికమవు తున్న నేపథ్యంలో అందుకు సంబంధించి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభా గంలో ఒకే బెడ్డు మీద ఇద్దరు ముగ్గురు వైద్య సేవలు అందుతున్న దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని రోగులు వాపోతున్నారు. నిత్యం పర్యవేక్షిం చాల్సిన అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా తమ విధులు నిర్వహిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరింత దౌర్భాగ్యం బెడ్డు లేక ఏకంగా స్ట్రేచర్ పైనే వైద్య సేవలు అందిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారుల కనుసన్నలలోనే ఈ దుర్భరమైన పరిస్థితి నెలకొంది. ఒక బెడ్ మీద రోగికి వైద్యం అందిస్తుండగా, అదే బెడ్ పై మరో రోగి ఇన్హేలర్ తో వైద్య సేవలో పొందుతున్న పరిస్థితి దౌర్భాగ్యంగా మారింది.

**మరో పక్క బెడ్డు లేక ఏకంగా వైద్యులు కూర్చునే టేబుల్ మీద రోగి పడుకున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఆసుపత్రి వ్యవహారం ఇంతేనా? అన్న అనుమానం వ్యక్తం అవుతోంది.**





# బొమ్మనహాల్ రైతన్నలను ఆదుకోండి

## - జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** బొమ్మన హాల్ మండలంలో నేమ్ కల్, హిరిహాల్ మధ్య 20 సంవత్సరాలుగా వెలసిన జేఆర్ఎస్ మెటల్స్ పరిశ్రమ,రామాంజనేయ రావు స్టీల్ ప్లాంట్, ఎస్ ఎల్ వి స్టీల్ ప్లాంట్, ఇలా 5. స్పాంజ్ ఐరన్ పరిశ్రమల వలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని బొమ్మనహాల్ మండలం, నేమకల్ సిపిఐ, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ...ఆ పరిశ్రమలు కూడా ప్రభుత్వ నిబంధనలు సరిగా పాటించడం లేదన్నారు . ఈ ఎస్ పి రన్ చేయడం లేదని, ప్లాంటేషన్, సీసీ రోడ్లు, బ్యాక్ ఫిల్టర్ పని చేయడం లేదన్నారు. ప్రథమ చికిత్స లేకపోగా అంబులెన్స్ సర్వీస్ కూడా కరువైందన్నారు . ఇలా అనేక రకాలుగా ప్రభుత్వ నిబంధనలను అమలు చేయకుండా పరిశ్రమలు నడుపుకుంటున్నారన్నారు. ఆ పరిశ్రమల నుంచి వచ్చు దుమ్ము, ధూళి వల్ల గ్రామాల్లో చర్మవ్యాధులు, ఆస్మా లాంటి వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. కాలుష్యం గ్రామానికి గాని, పొలాలకు గాని దుమ్ము ధూళి రాకుండా వారు నిబంధనలు పాటించి పరిశ్రమలు నడిపితే ఎవరు ఏమి వ్యతిరేకం కాదు. కావున ప్రస్తుత పరిస్థితులు రైతు కష్టాలలో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పరిశ్రమల యాజమాన్యం చొరవ తీసుకొని ప్రతి రైతుకు పంట నష్టపరిహారం కింద వారికి ఏమోతాదులో నష్టపోతున్నారో అంచనా వేసి ప్రభుత్వ నిబంధనలు పాటించి రైతులకు అందరికీ న్యాయం పరిశ్రమల వల్ల వచ్చు కాలుష్యం వల్ల దుమ్ము ధూళి వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిని ఇబ్బంది పడుతున్నారన్నారు . కానీ పరిశ్రమల యాజమాన్యం మాత్రం



పంట నష్టపరిహారం కింద కొంతమందికి ఎకరాకు 1800, నుంచి 2600 రూపాయల వరకు ఇస్తున్నారు. .అది కూడా మూడు సంవత్సరముల నుండి మాత్రమే అన్ని పరిశ్రమల నుండి వారిచ్చే పంట నష్టపరిహారం రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. విత్తనాలు, ఎరువులు, మందులు ఇలా అనేక రకాలుగా ఎకరాకు 30 వేల నుండి 50 వేల వరకు ఖర్చు పెడుతున్నారు. కనీసం ఇప్పటి పరిస్థితుల్లో ఎకరాకు 30 వేల నుండి 40 వేల రూపాయలు పంట నష్టపరిహారం కింద ఫ్యాక్టరీల యాజమాన్యం చెల్లించాలని కోరడం జరిగిందన్నారు. రైతులకు తగినంత పంట నష్టపరిహారం అందించి రైతుల స్థితిగతులను ఆలోచించి రైతన్నలకు నష్టం వాటిల్లకుండా పరిశ్రమ యాజమాన్యం చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గం ఇంచార్జ్ పి. రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, బొమ్మనహాల్, నేమకల్లు సిపిఐ రైతు సంఘం నాయకులు నాగార్జున,తిప్పేస్వామి, మల్లప్ప, పకీరప్ప, రామాంజనేయులు, ప్రశాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## వర్షాకాలం.. అప్రమత్తంగా ఉండండి

### - నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో కురుస్తున్న వర్షాల వల్ల ఎక్కడా సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు నగర పరిధిలోని 38,39వ డివిజన్ పరిధిలో మేయర్ మహమ్మద్ వసీం సోమవారం పర్యటించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం వర్షాలను దృష్టిలో ఉంచుకొని వేగవంతంగా కాలువలలో పూడికతీత పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు.వర్షపు నీరు డ్రైనేజీ లలో ఆటంకం లేకుండా ప్రవహించేలా ఎప్పటికప్పుడు పూడికతీతతో పాటు చెత్తాచెదారం తొలగించేలా నగరంలోని అన్ని సచివాలయాల శ్యానిటేషన్ సెక్రటరీ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు.పారిశుధ్య సమస్య తలెత్తకుండా దృష్టి సారించాలని సూచించారు.నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.మేయర్ వెంట ఎమ్ హెచ్ ఓ విష్ణుమూర్తి ,వైసీపీ నాయకులు ఖాజా,చింతకుంట మధు తోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నార్పలలో బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఘటనపై పోలీసుల తక్షణ చర్యలు

### - నిందితుడిపై ఫోక్సో, ఎస్సీ ఎస్టీ యాక్టుల కింద కేసు నమోదు
### - నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు
### - అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలో ఓ మైనర్ బాలిక పట్ల జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడు నాగరాజు అసభ్యంగా ప్రవర్తించిన ఘటనపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారు. నిన్న మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనపై నార్పల పోలీసు స్టేషన్లో నిన్ననే ఫోక్సో మరియు ఎస్సీ ఎస్టీ యాక్టు కింద కేసు నమోదు చేశామని అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి తెలిపారు. అంతేకాకుండా... నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని... ఇలాంటి ఘటనలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ పేర్కొన్నారు.

## డిప్లమో కోర్సులకు డిమాండ్ అధికం

### - డాక్టర్ కేఎస్ ఏ ఆర్ గఫూర్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : డా కె యస్ఏ ఆర్ గఫూర్ ఇన్సనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ వారి ఆధ్వర్యములో వారి కాన్ఫరెన్స్ హాల్లో డిప్లొమో మొదటి దశ పూర్తి చేసుకున్న సందర్భంగా, డా కె యస్ అబ్దుల్ రజాక్ గఫూర్ మాట్లాడుతు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అలైడ్ ప్రొఫెషనల్ కౌన్సిల్ వారు ప్రవేశపెట్టిన డిప్లొమో కోర్సులు వైద్యులతో సహా వైద్య నిపుణుల కోసం డిమాండ్ నిలకడగా బలంగా ఉంది, మెడిసిన్‌ను గొప్ప మరియు ప్రతిఫలదాయకమైన కెరీర్ ఎంపికగా ఉంచుతుంది. ఈ రంగంలోకి ప్రవేశించాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులకు, అలైడ్ హెల్త్ సైన్స్ కొనసాగించడానికి అనువైన కార్యక్రమం. నిపుణులతో పాటు, వారు సరైన శారీరక, ఇంద్రియ, మానసిక , అభిజ్ఞా , సామాజిక విధులను పునరుద్ధరించడానికి మరియు సంరక్షించడానికి ప్రత్యక్ష వైద్య చికిత్స, కోలుకోవడం, ఔషధం, రోగనిర్ధారణ , ఆరోగ్య అభివృద్ధి చర్యలను అందిస్తారు . వైద్య పరిశ్రమలో నియమించబడిన , రోగి సంరక్షణకు కీలకమైన అన్ని రకాల వైద్య రోగనిర్ధారణ ప్రక్రియలు (రక్త విశ్లేషణ, హిస్టోపాథాలజీ, రోగలక్షణ విశ్లేషణ , డయాలసిస్, అనస్థి యా వంటివి) అనుబంధ ఆరోగ్య శాస్త్రాల పరిధిలోకి వస్తాయి. సాంకేతికత ఆధారంగా రోగ నిర్ధారణ చేయడంతో, తగిన చికిత్స అందించడంలో అనుబంధ ఆరోగ్య నిపుణుల పాత్ర కీలకంగా మారింది. కోర్సులు, అర్హత ప్రమాణాలు, ఈ కోర్సులను అందించే విశ్వవిద్యాలయాలు, కెరీర్ అవకాశాలు కల్పించు చున్నవి అని డా గఫూర్ తెలిపారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : యల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎల్సిడిసి -2024 కార్యక్రమము సోమవారం వైద్యురాలు డాక్టర్. కీర్తన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల జూలై 18 వ తేదీ నుంచి వచ్చే నెల ఆగస్టు 2 వ తేదీ వరకు నిర్వహించారు. ముఖ్య అతిథిగా తాడిపత్రి డిపిఎమ్ఓ రామచంద్ర హాజరై కుష్టు వ్యాధి లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు , చికిత్స గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ లక్ష్మి నారాయణ మ్మ, పి హెచ్ ఎన్ దినా కుమారి, హెల్త్ సూపర్వైజర్స్ ఎస్. రాము, ఎస్ విజయలక్ష్మి , ఎం ఎల్ హెచ్ పి ఎస్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత

కదిరి, మేజర్‌న్యూస్ : పట్టణ సమీపంలోని గట్లు వద్ద కదిరి రూరల్ మండలంలోని ముత్యాలచెరువు పొలంలోని సర్వే నెంబరు 87-2 నందు కొందరు ప్రభుత్వ స్థలంలో అక్రమంగా పునాదులు వేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని మీడియాలో ప్రచురితం కావడంతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సీరియస్‌గా స్పందించారు. అక్రమంగా నిర్మించిన పునాదులను వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలమేరకు సోమవారం రెవెన్యూ అధికారులు చేరుకొని, ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన పునాదులను జేసీబీ ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ఎక్కడైన ప్రభుత్వ భూముల ను ఆక్రమించుకొన్నా, కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంతో, పునాదులు వేసుకొంటే వాటిని సైతం తొలగించి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొంటామన్నారు.



## ఘనంగా ప్రపంచ నైపుణ్య దినోత్సవం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం లో ప్రపంచ నైపుణ్య దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్కిల్ హబ్ లో నైపుణ్య శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో వైస్ ప్రిన్సిపల్ ఆర్ ఎన్ రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అవసరమైన నైపుణ్యాల గురించి వివరించడం జరిగింది. నైపుణ్యం తోనే ఉద్యోగాలు పొందడానికి అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్ ఎన్ రవికుమార్. స్కిల్ హబ్ జిల్లా కోఆర్డినేటర్ ఖయ్యూం, స్కిల్ హబ్ మెంటల్ విజయభారతి కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులకు సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక అశోక్ నగర్ లోని డీఎస్ఏ ఇండోర్ స్టేడి యంలో అసోసియేషన్ కార్యవ ర్గసమావే శం నిర్వహించారు. శ్రీనివాసులు అధ్యక్షులుగా నెహ్రూ యువ సుబ్బారావు, కేంద్రం జిల్లా ప్రోగ్రాం ఇన్చార్జి గా శ్రీనివాసులు, కార్యదర్శిగా పీవీకేకే ప్రిన్సి పాల్ సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా రాజేంద్రప్రసాద్, రామకృష్ణారెడ్డి, మారుతిప్రసాద్, సహాయ కార్యదర్శులుగా శ్రీనివాసులు బాబు, కేఎస్ బాబు, లక్ష్మీనరసప్ప, కార్యవర్గసభ్యులుగా దాసరి శ్రీనివాసులు, ధనుంజ యనాయుడులను ఎన్నుకున్నారు. ఇండోర్ స్టేడియం తో పాటు జిల్లా వ్యాప్తంగా బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి, క్రీడాకారులకు ప్రోత్సహిస్తామని నూతన కార్యవర్గం తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను నెహ్రూ యువ కేంద్రం జిల్లా కార్యాలయంలో రాచానుపల్లి టిడిపి నాయకులు ఎడపల్లి మంజు శాలువాలు బొకేలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# మహిళలు అభివృద్ధి వైపు అడుగులు వేయాలి..

## -నా బార్డు డిడియం అనురాధ

**- శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ , టూల్ కిట్టు అందజేత**



**కదిరి, మేజర్ న్యూస్:** మునిసిపల్ పరిధిలో వుండే శుభయశ్రీ సారీస్ ప్రింటింగ్ యూనిట్ నందు సోమవారం వర్డ్ సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సహకా రం తో యల్ఈడిపి ప్రోగ్రాము క్రింద శారీస్ హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాము లో భాగంగా ఒకటి, రెండు బ్యాచులకు శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ వెంకటచలం, నాబార్డ్ డిడిఎం కే. అనురాధ, వర్డ్ సంస్థ ప్రెసిడెంట్ పి యశోద , ఫైనాన్స్ లిట్రసి కౌన్సిలర్ వీర మారుతి , ఎస్ హెచ్ జి మహిళలు పాల్గొ న్నారు. నాబార్డ్ డి డి ఎం కే అనురాధ మాట్లాడుతూ హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్ రెండు బ్యాచు ముగిసిన మహిళలను ఉద్దేశిస్తూ ఈ కార్యక్రమాన్ని చక్కగా వినియోగిం చుకొని, వారి నైపుణ్యా న్ని పెంచుకోవాలని ఉపాధి కల్పించుకో వాలని ఆర్థిక అభివృద్ధి కావడానికి ఈ శిక్షణ కార్యక్రమము చక్కగా వినియోగ పడుతుం దని తెలియపరచడం జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చినా ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ వెంకటా చలం మాట్లాడుతూ బ్యాంకు ఇచ్చు రుణాలు సక్రమంగా కట్టుకోవాలి. రుణా లను జీవనోపాధికి వినియోగించుకోవాలని తెలిపారు. తర్వాత శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికె ట్స్, టూల్ కిట్ అంద జేయడం జరిగింది. సోమవారం నుంచే మూడవ బ్యాచ్ 20 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఈ శిక్షణ చక్కగా వినియోగిం చుకోవాలని వర్డ్ సంస్థ ప్రెసిడెంట్ పి యశోద తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్ హెచ్ హెచ్ జి మహిళలు , హ్యాండ్ బ్లడ్ ప్రింటింగ్ ట్రైనింగ్ మాస్టర్, వర్డ్ ఎన్జీవో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**- దేవి నర్సరీ మేనేజ్మెంట్ కె శంకర్ భాస్కర్ రెడ్డి**



**పరిగి, మేజర్ న్యూస్ :** సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు వర్షాకాలంలో విరివిగా మొక్కలు నాటాలని దేవినర్సరీ కె శంకర్ కోరారు. సోమవారం కొడిగేపల్లి – కాలువపల్లి మధ్య పరిగి రోడ్డులో మొక్కలు నాటి నేటి సమాజానికి భాస్కర్ రెడ్డి శంకర్ ఆదర్శం నిలిచారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ చెట్లను నాటడం కంటే మెరుగైనది ఏదీ లేదు, ఎందుకంటే అవి ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తాయి మరియు మనం పీల్చే గాలిని శుభ్రపరచడంలో సహాయపడతాయన్నారు. మనం త్రాగే నీటిని ఫిల్టర్ చేస్తాయి, అలాగే నేల కోతను అరికట్టడంలో సహాయపడతాయన్నారు. ప్రకృతి దృశ్యానికి అందాన్ని ఇస్తాయి చెట్లు భూమి ఎడారిగా మారకుండా అడ్డుకుంటాయి. ఎడారులు నివాసయోగ్యమైన ప్రదేశాలు, మరియు ఈ ప్రాంతాల్లో జీవులు మనుగడ సాగించలేవు. కానీ మనకు మొక్కలు లేకపోతే, భూమి ఒక పెద్ద ఎడారి అవుతుంది. చెట్లు భూసారాన్ని పెంచుతాయి. చెట్లు మరియు ఇతర భాగాల నుండి పడిపోయిన ఆకులు నేలను మరింత సారవంతం చేయడానికి సహాయపడతాయి. చెట్లు భూమిపై మరియు భూమిపై జీవితంపై మాత్రమే మంచి ప్రభావాన్ని చూపుతాయి. చెట్ల వల్ల ఇంకా చాలా ప్రయోజనాలు ఉన్నాయి, అయితే మరింత ఎక్కువ చెట్లను నాటడం ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరూ గ్రహించాలని తెలిపారు. భాస్కర్ రెడ్డి మాట్లాడుతా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మెజారిటీ ప్రజలకు చెట్లు ఆదాయ వనరు, ప్రజలు తమ జీవనోపాధిని పొందే చెట్లు మరియు మొక్కల నుండి కూరగాయలు, పండ్లు మరియు పువ్వులు పండిస్తారు మరియు విక్రయిస్తారు. చెట్లు మరియు మొక్కలు అనేక ఆయుర్వేద ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి, ఇవి వ్యాధులు ఇన్ఫెక్షన్లను నయం చేస్తాయి మరియు మానసిక ఒత్తిడిని ఎదుర్కోవటానికి సహాయపడతాయి అని తెలియజేశారు.

# సరసమైన ధరకు నిత్యావసర సరుకులు

**- తహసిల్దార్ ఆంజనేయులు**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** నిత్యావసర సరకుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రైతు బజార్లలో సోనామసూరి బియ్యం, కందిపప్పు ధాన్యాలను సరసమైన ధరలకు వినియోగదారులకు విక్రయిస్తున్నామని తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు.సామాన్య ప్రజలకు అందుబాటులో నిత్యవసర సరుకులు ఉండేందుకు నిత్యవసర సరుకుల పంపిణీ కేంద్రాలను తాడిపత్రి పట్టణం లోని గాంధీ కట్ట సమీపంలో ఓం శాంతి నగర్ ఆర్చ్ వద్ద మండి మర్చంట్ కేంద్రం లో సోమవారం తాడిపత్రి తాసిల్దార్ ఆంజనేయులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండి మర్చంట్ వారి సహకారంతో కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

సామాన్య ప్రజలకు అందుబాటు ధరలో కండిబెడలు రూ. 160/-, స్టీమ్ రైస్ రూ. 49/-, పచ్చి బియ్యం రూ. 49/- ధరలకే లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది మండి మర్చంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠ్య పుస్తకాలను తక్షణమే అందించాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి లోని సీపీఐ కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో సమావేశం సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,పాఠశాలలో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పూర్తిస్థాయిలో ఇవ్వలేదని మండిపడ్డారు. 2024-25 విద్యా సంవత్సరం కు సంభందించి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సరిపడ పాఠ్య పుస్తకాలు అందించడంలో విఫలం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయి నెల దాటిన ఇంకా పూర్తి స్థాయిలో విద్యార్థులకు పుస్తకాలు అందించక పోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. . కావున రాష్ట్ర ప్రభుత్వ వెంటనే చొరవ చూపి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు తొందరగా అందించాలని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి గౌతం,మధన్,చరణ్ కుమార్,మహ్మద్ రఫీ,రమేష్, సురేష్,విజయ్,పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

## అత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలి

**-బీఎస్పీ నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్** నంద్యాల జిల్లా పగిడాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన 8 ఏళ్ల బాలికను అత్యాచారం చేసి చంపేసిన నింధితులను వెం టనే కఠినంగా శిక్షిం చాలని బహుజన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే వినయ్కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ధర్మవరంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.. బాలిక పార్కులో ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్ వ్యక్తులు మాయమాటలు చెప్పి ఎత్తుకెళ్లి హత్యాచారం “ చేసి చంపేశారన్నారు. ఈఘటన బాధాకరమన్నారు. తక్షణమే పోలీసులు నింధితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్చేశారు.

## 22న క్రికెట్, కబాడీ టోర్నమెంట్

**- కోచ్ లు రాజశేఖర్, పృథ్వీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గుట్ట కింద పల్లి ఆర్ డి టి స్పోర్ట్స్ గ్రౌండ్లో ఆర్డిటి ఆధ్వర్యంలో ఈ నెల 22 నుండి స్కూల్ క్రికెట్ అండ్ కబాడీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కోచ్ లు రాజశేఖర్, పృధ్వి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసక్తిగల పాఠశాలలు ఈ నెల 20వ తేదీలోగా క్రికెట్ అండ్ కబాడీ వేర్వేరుగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9985929285కు గాని, (క్రికెట్ కోచ్ రాజశేఖర్), 9966492540 కు (కబాడీ కోచ్ పృధ్వి) సంప్రదించగలరని తెలిపారు. ఈ అవకాశాన్ని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రమాద ఘటనపై మంత్రి సత్యకుమార్ ఆరా

**-జడ్చర్ల వద్ద ప్రమాదానికి గురైన ధర్మవరం ఆర్టీసీ బస్సు**

**-15 మంది ప్రయాణీకులకు గాయాలు**



**ధర్మవరం మేజర్ న్యూస్.** తెలంగాణ రాష్ట్రం మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మండలం బురెడ్డిపల్లి సమీపంలో ఆదివారం అర్ధరాత్రి ధర్మవరం ఆర్టీసీ బస్సు మరో వాహనాన్ని డీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 15 మంది దాకా ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వీరిని మహబూబ్నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడ నుండి మెరుగైన వైద్య చికిత్సల కోసం కొం దారిని హైదరాబాద్ లోని గాంధీఆస్పత్రికితరలించారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ ప్రమాదం గురించిట్విట్టర్లో ఆరాతీశారు. ప్రమాదం ఘటన గురించి అధికారారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. గాంధీఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీదేవి అనే మహిళ ఆరోగ్యపరిస్థితిపై డాకర్లతో ఫోన్లో మాట్లాడారు ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి కోరారు. బాదితులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విదాలుగా ఆదుకుంటామని మంత్రి ట్విట్టర్లో పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ల పంపిణీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశవ శంకర్రావు 68వ జన్మదిన వేడుకలు సందర్భంగా రోగులకు బ్రెడ్లను పంపిణీ చేశారు. తొలుత కాలేజీ సర్కిల్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి, తదుపరి కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ కులాలు అందరూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని జిల్లా అధ్యక్షులు నామాల శంకర్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో బీసీ కులస్తులకు న్యాయం జరిగేలా అనేక పోరాటాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్రాజు రవి, బోయ రవిచంద్ర, అధిక సంఖ్యలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## హసనాపురం చంటి జన్మదిన వేడుకలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రములో బీజీపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు హ సనాపురం చంటి పుట్టిన రోజు వేడుకలు మండల కమిటీ ఆధ్వ ర్యం లో సోమవారం ఘనంగా నిర్వహిం చారు. కేకు కట్ తి నిపించు కున్నారు. అనంతరం ఆస్పత్రి లో బ్రెడ్లు, పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ నిరంతర ప్రజా సేవకు డు, పార్టీ అభివృద్ధికి కృషి చేసే చంటి ఎలాంటి వేడుకలు ఎన్నో జరుపుకోవాలని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీజీపీ మండల అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కేసి వెంకటనా రాయణ, జిల్లా కార్య వర్గ సభ్యుడు వై రఘునాథ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వేమనారాయణ, మండల ఉపాధ్యక్షుడు బయరెడ్డి, శంకర్, వేమయ్య, ఎస్ వెంకట రమణ, గంగాధర్, రెడ్డప్ప, బీరప్పలు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బహుజన విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రమావత్ చందు నాయక్ ఆదేశాల మేరకు ప్రజాబలం బహుజన విద్యార్థి సంఘం రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు నాగమూర్తి నాయక్ సోమవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం వద్ద ఉన్న హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగమూర్తి నాయక మాట్లాడుతూ.. సినిమా హీరోలకి ఎన్నో డబ్బులు ఖర్చు పెట్టి బ్యానర్లు ఫ్లెక్సీలు కట్టే బదులు వాటి స్థానంలో పేద విద్యార్థులకు అండగా నిలిస్తే ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించాలని

## జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌కు ఎమ్మెల్యే వినతి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల కేంద్రంలో అనంతసాగర్ కాలనీలో తాగునీటి సమస్య తీర్చాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సోమవారం కోరారు.అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ చైర్పర్సన్ కార్యాలయంలో తాగునీటి సమస్యపై చర్చించారు. సానుకూలంగా స్పందించి తాగునీటి సమస్య కొరత లేకుండా చర్యలు చేపడతామని జిల్లా పరిషత్ చైర్పర్సన్ గిరిజమ్మ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి కి హామీ ఇచ్చారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వైకాపా నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్: మండలంలోని బాసం వారిపల్లి కుట్టాలపల్లి గ్రామాలలో వైఎస్ఆర్సిపి కార్యకర్తల కుటుంబాలకు చెందిన వారు మృతి చెంద డంతో ఆ కుటుంబా లను పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సోదరుడు వైఎస్ ఆర్సిపి నాయకులు వాసుదేవ రెడ్డి ఆ గ్రామాలకు వెళ్లి భౌతిక యాలపై పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనం తరం వారికి మనోధై ర్యం నింపి వైఎస్ఆర్ పార్టీ అండగా ఉంటుం దని భరోసా కల్పిం చారు. వాసుదేవరెడ్డి తో పాటు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టిడి కేశవరెడ్డి జిల్లా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పొరకల రమణ, మండల కన్వీనర్ కే. సూర్య నారాయణ, మాజీ కన్వీనర్ కుళ్లాయి నాయక్, తిరుపాల్ రెడ్డి, చంద్రహాస్ రెడ్డి, శంకర్ నాయక్, ఎంపిటిసి శివారెడ్డి, మాధవ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు ఉన్నారు.

## వయోజన బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమం

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని ఏ. పుట్లవాండ్ల పల్లి, చీకిరేవులపల్లి , గాండ్లవారిపల్లి, పత్ర వాండ్లపల్లి, సంగీతం పల్లి, గుండువా రిపల్లి,లోకోజు పల్లి తదితర గ్రామాలలో సోమవారం వయోజన వాక్సినేషన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. వైద్యులు అపర్ణ, మూనా ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. 280 మందికి ఈ టీకా వేసినట్లు వారు తెలిపారు. అధికంగా ఏ. పుట్లవాం డ్ల పల్లె లోనే 58 మందికి ఈ టీకా వేసినట్లు ఏఎన్ఎం నాగలక్ష్మి, అంగన్‌వాడి కార్యకర్త ప్రమీల తెలిపారు. మహమ్మ దాబాద్‌లో 50 మందికి వేయడం జరిగిందని ఏ.యన్ యమ్ గీతమ్మ తెలిపారు. డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ ఈ వయోజన బి. సి. జి. టీకా కార్యక్రమం ప్రతి సోమ, గురువా రాలలో మండల వ్యాప్తంగా ఏ.యన్.యమ్,యమ్ యల్. హెచ్.పిలు, ఆశ కార్యకర్తలు సంయు క్తంగా నిర్వహిస్తా రన్నారు. అర్హులైన వారందరూ తప్పక వేయించు కోవాలని కోరారు. కార్యక్రమ ములో సిహెచ్ఓ ఫక్రుద్దీన్, సూపర్ వైజర్ ఇర్ఫాన్ బాషా, ఆసుపత్రి సిబ్బంది అందరూ పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి దాతలు సాయం అందించాలి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఆ పాఠశాలలో సుమా రు 130 మంది పేద విద్యార్థులు విద్యనభ్య సిస్తున్న స్థానిక వడ్డీపే ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో సరియైన క్రీడా మైదానం, రక్షణ కూడా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నారు. పాఠశాల ఆవరణ ఎత్తు పల్లాలతో ఉన్నందున ఇబ్బందిగా ఉందని, పాఠశాల అభి వృద్ధి, మౌలిక వసతుల కల్పనకు దాతలు సాయం అందించాలని స్థానికులు. పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ నాయుడు కోరారు. వడ్డీపేట, చెలి మిబావి, ఎస్టీ కాలనీ, నల్లగుట్ట చుట్టుపక్క ప్రాంతాల విద్యార్థుల సౌకర్యార్థం నల్లగు ట్టలో నిర్మించిన పాఠ శాల ఆవరణ చుట్టు ప్రక్కల రాతి మట్టి గుట్టలు ఉన్నందున విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నా రన్నారు, పాఠశాల అరక్షణ కోసం ఏర్పా టుచేసిన పరారి పూర్తిగా లేకపోవడంతో రక్షణా కరువైంది అన్నారు. పాఠశాల క్రీడా ప్రాంగణం మట్టి దిబ్బలు ఉన్నందున విద్యార్థుల మానసిక శారీరక వికాసానికి వీలు కల్పించే క్రీడలు జరుపుకోవాలని ఇబ్బందిగా ఉంద న్నారు. పాఠశాల ఆవ రణ పరిశుభ్రత, రక్షణ గోడ నిర్మాణం, క్రీడా మైదానం ఏర్పాటు కోసం గతంలో స్థాని కులు, ఉపాధ్యా యులు అభ్యర్థన మేర కు ధర్మవరం నియోజక వర్గ సామాజికవేత్త, బిజెపి నాయకులు గడ్డం రాజగోపాల్ వేలాది రూపాయలు సొంత నిధులు



వెచ్చిం చి పాఠశాల పరిసర ప్రాంతాలను చదును చేయించడానికి ఉపక్రమించగా అప్పటి అధికార పక్ష నాయ కులు అడ్డుకోవడంతో పనులు సగములోని ఆగిపోయాయన్నారు. నిలిచిపోయిన పనులు పూర్తి చేయకపోవ డంతో పాఠశాల పరిస ర ప్రాంతాలు మట్టి దిబ్బలు, రాతి గుట్టలతో విద్యార్థుల రాకపోకలకు అసౌ కర్యంగా నిలిచింద న్నారు. సగంలో ఆగిపోయిన పనుల పూర్తి కావడానికి, ప్రహరి నిర్మాణం పూర్తి చేయడానికి, పాఠశాల రక్షణ కోసం గేట్ల నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని స్థానికులు కోరుతు న్నారు.

# ఓబులేశ్వరస్వామి కొండ అభివృద్ధికి సహకరించండి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి వద్ద కొండపై వెలసిన ఓబులేశ్వర స్వామి అభివృద్ధికి కృషి చేయాలని ఆలయ నిర్వాహకులు కమిటీ సభ్యులు తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఈనెల 17 ,18 వ తేదీల్లో ఏకాదశి ఉత్సవాలు నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి పుట్టపర్తి గోరంట్ల కొత్తచెరువు బుక్కపట్నం మండలాల ప్రజలు ఓబులేశ్వర స్వామి కృపలో పాల్గొని ఏకాదశి ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు ఇదివరకే ఎంతోమంది భక్తాలు కొండ రహదారి నిర్మాణానికి, విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యం, దాతలు సహకారంతో అంచలంచెలుగా పనులు నిర్వహిస్తున్నామనీ ఇందులకు దాతలు మరింత సహకరిస్తే, కొండ దిగువ భాగాన కళ్యాణ మండపం నిర్మాణ దశలో ఉన్నాయని త్వరలో పూర్తి కావస్తున్నాయని, కొండపై షెడ్ల నిర్మాణానికి, నీటి సౌకర్యం కల్పించేందుకు కొండపై వాటర్ ట్యాంక్ నిర్మాణం, పైప్లైన్ నిర్మాణానికి భక్తుల సహకరించాలని. భక్తులు సహకరించి దేవుని కృపకు పాత్రులు కావాలని తెలిపారు. 17, 18 వ తేదీలలో కొండపైన స్వామివారికి, పూజలు పండుగ ఉత్సవాలు నిర్వహిస్తామని కొండపై ప్రత్యేక పూజలు జరుగుతాయని ఇందుకు యావన్మంది భక్తాదులు కొండపైకి వచ్చి ఓబులేశ్వర స్వామిని దర్శించుకుని తరించాలని కోరారు, కొండ దిగువ భాగాన అన్నదాన కార్యక్రమాన్ని రెండు



రోజులు పాటు నిర్వహిస్తామని తెలిపారు. కావున భక్తాదులు శ్రీ ఓబులేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి దోహద పడాలని, ఓబులేశ్వర స్వామి దేవస్థానం సేవా సమితి అధ్యక్షులు రిటైర్డ్ ఎస్సై గోవిందప్ప ,గౌరవ అధ్యక్షులు ఆర్ సూర్యనారాయణ రెడ్డి, ముఖ్య సలహాదారులు వాసుదేవ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఉమాపతి, ఓబులేశ్వర స్వామి సమితి సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి, ద్వాదశి, రోజుల్లో కొండపై ఓబులేశ్వర స్వామి పరస నిర్వహిస్తున్నామని దీనికి భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారీ కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు

## అధికారులు డుమ్మా!!

### – సమయపాలన పాటించని అధికారులు

### – కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా ప్రజా సమ స్యలు పరిష్కారం కొకు మండల కేంద్రములోని తహశీల్దార్ కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని ప్రవే శ పెట్టింది. ప్రతి సోమ వారం ఉదయం 10 నుండి 12 వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి జిల్లాకలెక్టర్ విడియో కాన్ఫరేన్స్ ద్వారా ఇచ్చే సమాచారం, అడిగే ప్రశ్నలకు సన్నద్ధంగా ఉండాలి..కానీ ఇందుకు విరుద్ధంగా ప్రజా సమస్యపరిష్కార కార్యక్రమంకు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తు న్నారు. ప్రజాసమస్య పరిష్కార కార్యక్రమం కు తహశీల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ కార్యాలయం నుండి ఏవో రామక్రిష్ణ, ఆరోగ్య శాఖ నుండి సి.ఎచ్.ఓ రామచంద్రా రెడ్డిలు మొదటగా నిబంధ నలను పాటిస్తూ సమ యానికి హాజర య్యారు. మరి కొంత మంది అధికారులు నిర్లక్ష్య ధోరణితో సమ యపాలన పాటించ కుండా వ్యవహరి స్తున్నారు. విద్యాశాఖ నుండి ఎం.ఈ.వో తీరు పాల్ నాయక్.10.43 కు హాజర య్యారు. మండల వ్యవసాయధికారి భారతి 10.44 కు.ఐ.సి.డియస్ సూపర్ వైజర్ మున్నిసా 10.53 కు హాజరు కాగా, వెలుగు నుండి రవీంద్ర 11.05 కు ఉపాధి హామీ ఏ.పీ.వో మంజుల 11.21కు. ఈవోర్డి నసిమా 11.23కు, ఆర్డబ్ల్యు యస్ జే.ఈ మద్దయ్య 11.24 కి హుటాహుటినా విచ్చేసారు. 11.37కు.ఉద్యాన శాఖ నుండి లావణ్య విచ్చేసారు. మిగిలిన శాఖలువారు గైహాజరయ్యారు. కలెక్టర్ ఆదేశాలను సైతం పాటించని విరిపై పలు వురు ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.తహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ నిబం ధనలు పాటించని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సత్వరమే సమస్యలను

## పరిష్కరించండి : ఎ ఎస్పీ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు ఎస్పీ ఎన్ విష్ణువు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు. అదనపు ఎస్పీ ఎన్ విష్ణు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి జిల్లా అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 18 ,ఫిర్యాదులు స్వీకరించి, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలం లో వీటిని పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా అదనపు ఎస్పీ ఎన్ విష్ణు తెలిపారు. ల్యాండ్ , కుటుంబా తదితర సమస్యలు పై ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్ విష్ణు సిఐ హర్ష సిబ్బంది ,ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 106 పిటీషన్లు..

## – జిల్లా ప్రజల నుంచి పిటీషన్లను స్వీకరించిన అదనపు ఎస్పీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు ప్రజల నుండీ 106 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణలు ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. అదనపు ఎస్పీలు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.



# టీడీపీ కార్యకర్తపై వైసీపీ నాయకులు వేటకొడవలితో దాడి!

## – గతంలో కేసు పెట్టారనే అక్కసుతోనే ఈ అఘాయిత్యం..

**ధర్మవరం మేజర్ న్యూస్ :** మండలంలోని ముచ్చురామి గ్రామానికి చెందిన ఓ టీడీపీ కార్యకర్తపై అదేగ్రామానికి చెందిన కొందరు వైసీపీ నాయకులు వేటకొడవళ్లతో ధ్లాడిచేయడంతో తీవ్రగాయాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. భాధితుడు టీడీపీ కార్యకర్త మామిళ్లపల్లి బాలచంద్ర తెలిపిన వివరాల మేరకు మా చిన్నాన్న క్రిష్ణయ్య పొలంలో వైసీపీ నాయకులు బోగే లక్ష్మిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నరేం ద్రరెడ్డి, నరేష్రెడ్డి, లోక్నాథరెడ్డిలు గతంలో మా చిన్నాన్న క్రిష్ణయ్య పొలంలో చీనీచెట్లు నరికివేయడంతో కేసుపెట్టడం జరిగిందన్నారు. అయితే సోమవారం సాయంత్రం వారు మా చిన్నాన్న క్రిష్ణయ్యతో పొలంలో గొడవ పడుతున్నారు. అక్కడే పొలంలో గొర్రెలు మేపుకుంటున్నానని గొడవను చూసి అక్కడికి వెళ్లానని, దీంతో గొడవను ఆపాలని ప్రయత్నిస్తుండగా రామకృష్ణారెడ్డి కొడవలితో వెనుకవైపునుంచి తలపై నరికాడని మామిళ్లపల్లి బాలచంద్ర వాపోయాడు. ఈదాడిలో బాలచంద్ర తలకు తీవ్రరక్తస్రావం కాగా క్రిష్ణయ్య స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికులు ఇరువురిని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. జరిగిన విషయంపై రూరల్ పోలీసులకు భాధితుడు బాలచంద్ర ఫిర్యాదు చేశారు. భాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు



పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. కొడవలితో నరికేందుకు వచ్చిన వైసీపీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. కాగా వైసీపీ నాయకులు నరేంద్రరెడ్డి, రామకృష్ణారెడ్డిలు మా పొలానికి వచ్చే కరెంట్ విషయంలో తమపైకి దాడికి పాల్పడ్డారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# దళిత మహిళకు రక్షణ కల్పించండి

## – జిల్లా కలెక్టర్‌కు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుల విజ్ఞప్తి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంలో నివాసముంటున్న దళిత ఎస్సి మాదిగ. టీ. లక్ష్మిదేవి, భర్త టి వెంకటేశులకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ కు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు విన్నవించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ జల్లిపల్లి లో నివాసం ఉంటున్న లక్ష్మీదేవి భర్త భర్త వికలాంగుడు రెండు కాళ్లు సరిగా లేవు. నడవలేని స్థితిలో ఉన్నాడు. అలాంటి కుటుంబం పై అదే గ్రామానికి చెందిన అగ్రకులాల వాళ్లు నిత్యము కుల వివక్ష త కు,గురిచేస్తూ భౌతికంగా దాడి చేస్తున్నారు. ఇం దుకు ప్రధాన కారణం. ఎస్సీ వాళ్లు బీసీ కాలనీ కి దగ్గరగా ఉన్నందున. మీరు మా కాలనీలో ఉండేందుకు వీల్లేదని హుకుం జారీ చేస్తూ. కుల వివక్షత చూపుతున్నారు. గతంలో పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయగా, పోలీస్ వారు ఎఫ్ఐఆర్ 31 /2024నమోదు చేశారని, తర్వాత కూడా వేధింపులు ఆపకుండా, మానసిక వేదనకు గురి చేస్తూ, వికలాంగుడైన వెంకటేష్ మూడు చక్రాల బండిని ధ్వంసం చేస్తూ, మీకు దిక్కున చోట చెప్పుకోండి అంటూ బెదిరింపులకు గురి చేశారని, సోమవారం ప్రజావాణి పరిష్కార వేదికలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, సాకే చిరంజీవి, రామన్న. ఎస్సీ ఎస్టీ



ఫోరం రాష్ట్ర నాయకులు రామాంజనేయులు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో ఈ విషయంలో కలెక్టర్ స్పందిస్తూ బైండోవర్ చేసి బాధిత కుటుంబానికి పోలీస్ రక్షణ కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ నాగేషు. ఓబులేస్ జై భీమ్ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**అనంతపురం మేజర్ న్యూస్ :** మడకశిర పట్టణం గాంధీనగర్ బీసీ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికతనికి చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారు. మరియు మాజీ ఎమ్మెల్సీ మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి గారు. వంటగది ని లోనికూరగాయలు మరియు ఆహార పదార్థాలను పరిశీలిం చడం జరిగింది. బాగా చేస్తున్నారని సిబ్బందిని అభినందించారు. గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నిరుపయోగంగా ఉన్న టూరిజం గెస్ట్ హౌస్ ను పరిశీలించి నిరుపయోగంగా ఉన్న భవనాన్ని ఉపయోగంలోకి తేవాలని అధికారులకు సూచించడం జరిగింది.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర, మడకశిర టౌన్,
మడకశిర రూరల్, అమరాపురం, అగళి,
గుడిబండ

# ఇంటి పన్నులు వందశాతంవసూలు చేయాలి

## – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి మేజర్ న్యూస్: ఈనెల 30వ తేదీలోపు జిల్లాలోని అన్ని పంచాయతీలలో ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా తాగు నీటి నివారణలపై ఎంపీడీవోలతో, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో, డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నరసయ్య,డ్వామా పిడి విజయేంద్ర ప్రసాద్, గ్రామ వార్డు సచివాలయ నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ధర్మా వరం డిఎల్పిఓ శివకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటిపన్ను పన్నుల వసూళ్లలో జిల్లా ప్రగతి 64% ఉన్నందున ఇంకా కొద్దిగా మెరుగుపరచాలి తెలిపారు. 100% ఇంటి పన్ను వసూళ్లను పూర్తి చేయడానికి ఈనెల 30 చివరి తేదీ అని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి నివారణ లో శానిటేషన్ , డ్రెయిన్ ల నిర్వహణా పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పంచాయతీ పన్నుల వసూళ్ల కోసం చర్యలు వేగవంతం చెయ్యాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిపియంలు రామమోహన్, రామిరెడ్డి , వేణుగోపాల్ స్టేనిది వారు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడి మృతికి ఉపాధ్యాయుల సంతాపం

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యా యుడిగా పనిచేస్తున్న పిడి లక్ష్మీపతి నాయక్ (56) సంవత్సరాలు అనారోగ్యంతో కొన్ని రోజులుగా బాధపడు తూ ఆదివారం రాత్రి మృతి చెందడంతో సహచర ఉపాధ్యా యులు సంతాపం తెలిపి, కొత్తపల్లి తాండ గ్రామానికి వెళ్లి భౌతిక ఆయన సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యా యుడు మృతి చెంద డంతో పాఠశాలలకు సెలవు ప్రకటించి సంతాపం వ్యక్తం చేశారు. లక్ష్మీ పతి నాయక్ ముది గుబ్బ, రెడ్డిపల్లి, నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో విధులు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా అనా రోగ్యానికి గురై వివిధ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందడం బాధాకరమన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు గ్రామానికి వెళ్లి సంతాపాన్ని వ్యక్తం చేశారు. లక్ష్మీపతి నాయక్ కు ఇరువురు కుమారులు భార్య ఉన్నారు. నల్లమాడ జిల్లా పరిషత్ ప్రధా నోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, రెడ్డిపల్లి ఇంచార్జ్ హెచ్ఎం కనుముక్కల లక్ష్మన్న, ఇతర ఉపాధ్యా యులు ఉన్నారు.

## దళిత కుటుంబాన్ని ఆదుకోండి..

### – విహెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం



విడపనకల్ మండలం హావలిగి గ్రామం లో అర్ధరాత్రి వర్షం కురవడంతో కుటుంబం నిద్రిస్తున్న ఇల్లు ప్రమాదపు చాస్తూ కుప్పకూ లిందని ,ఆ ఇంటిలో నిద్రిస్తున్న దళిత దంపతులు ఇద్దరు మరణించడం జరిగిందని ఇద్దరు పిల్లలు తీవ్ర గాయాలతో బయట పడ్డారని ఆ పిల్లలకు మెరుగైన వైద్యం అందిం చి అనాథలైన ఆ పిల్లలను భవిష్యత్తులో చదు వు బాగోగులను ప్రభుత్వమే బాధ్యత గా చూడా లని తక్షణ సాయం పది లక్షల రూపాయలు ఇవ్వాలని, ఎక్స్గ్రేషియా 50 లక్ష లు ఇచ్చి భవిష్యత్తులో ఆ పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండ చూడాలని విహెచ్పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న సోమవారం ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## సాంఘిక సంక్షేమశాఖ ఇన్‌చార్జ్ డి.డి బాధ్యతల స్వీకరణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా ఇన్‌చార్జ్ డి.డిగా కుష్బు కొఠారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ జెడిగా పనిచేస్తున్న మధుసూదన్‌రావు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో స్కాలర్‌షిప్ విభాగానికి ఇటీవలె బదిలీ అయ్యారు. ఆ స్థానంలో జిల్లా కలెక్టర్ బీసీ సంక్షేమ శాఖ డి.డిగా పనిచేస్తున్న కుష్బు కొఠారికి ఇన్‌చార్జ్ డి.డి బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆమె జెడి మధుసూదన్‌రావు నుంచి ఇన్‌చార్జ్ డి.డిగా బాధ్యతలు స్వీకరించారు. రెగ్యులర్ డి.డి వచ్చేంత వరకు ఇన్‌చార్జ్ డి.డి కుష్బు కొఠారి కొనసాగనున్నట్లు సమాచారం.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక సద్వినియోగం చేసుకోవాలి..

### – ఎంపీపీ ఆదినారాయణ యాదవ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని వివిధ వర్గాల వారు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నూతన ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వ హించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో జి ఎన్ ఎస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని దొరిగల్లు క్వార్టర్స్ కు చెందిన రమేష్ నా యక్ అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం బాధితు కుటుంబాన్ని ఎంపీపీ ఆదినారాయణ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే నాలుగు రోజుల క్రితం ముది గుబ్బకు చెందిన టిడిపి కార్యకర్త మేకల సూరి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామ ర్శించి ఆర్థిక సాయం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండడంతో పాటు పార్టీ తరఫున, ప్రభుత్వం తరఫున వారికి సాయం అందిస్తామన్నారు. అలాగే,మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు వారి కుటుంబాలకు నేడు ఆర్థిక సాయం అందిం చానని ఆదినారాయణ యాదవ్ తెలిపారు. ఈ



కార్యక్రమంలో చిన్న కోట్ల రాజా, కృష్ణమూర్తి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ జెడికి ఆత్మీయ వీడ్కోలు సభ

### – తరలివచ్చిన వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు

### – జెడితో కలసిపనిచేసిన రోజులను గుర్తు చేసుకున్న ఏఎస్‌డబ్ల్యూవోలు, వార్డెన్లు, ఉద్యోగులు

### – జెడి మధుసూదన్‌రావు సేవలను కొనియాడిన అధికారులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జెడిగా పనిచేస్తూ రాష్ట్ర కార్యాలయానికి బదిలీపై వెళ్లుతున్న మధుసూదన్‌రావుకు సోమవారం నగరంలోని పెన్నార్ భవన్‌లోని సమావేశ భవనంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ సమావేశానికి సాంఘిక సంక్షేమశాఖ ఇన్‌చార్జ్ డి.డి కుష్బు కొఠారి అధ్యక్షత వహించారు. డీపీవో ప్రభాకర్‌రావు, సీపీవో అనిల్‌కుమర్, దివ్యాంగుల శాఖ ఏడి అబ్దుల్ రసూల్, అంబేద్కర్ గురుకుల పాఠశాలల డీసీవో మురళీకృష్ణ, మార్కెటింగ్ శాఖ ఏడి, సాంఘిక సంక్షేమ శాఖ సత్యసాయి జిల్లా డీసీడబ్ల్యూవో శివరంగప్రసాద్, మైనారిటి సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, ఎంఈవో అసోసియేషన్‌తో పాటు పలుశాఖ అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్‌బ్ల్యూవోలు, వార్డెన్లు, జిల్లా కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన వివిధ శాఖల జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమ ఉద్యోగులు, సిబ్బంది జెడి మధుసూదన్‌రావుతో కలసి పనిచేసిన రోజులు, ఆయన నుంచి నేర్చుకున్న విషయాలను సన్మాన సభలో పంచుకున్నారు. జెడి మధుసూదన్‌రావు 13 నెలలు పాటు జిల్లాలో పనిచేశారని, ఈ సమయంలో ఆ శాఖలో కిందిస్థాయి, ఉద్యోగులు, సిబ్బందితో సమన్వయంతో చేసుకుని పనిచేయించుకుని శాఖకు మంచి పేరు



తీసుకువచ్చారని కొనియాడారు. ఆయన జిల్లాలో వివిధ శాఖల అధికారులతో కూడా మంచి స్నేహపూర్వకంగా వారికి కావాల్సిన సలహాలు, సూచనలు కూడా ఇచ్చావారని కొనియాడారు. నిరంతరం ఆయన తన విధి నిర్వహణపై దృష్టి పెడతారని కొనియాడారు. ఆయన పనితీరుకు జిల్లా కలెక్టర్ మెచ్చుకున్నారని కొనియాడారు. జెడి బదిలీ ఆపాలని ప్రయత్నించిన ఫలితం లేదని, రాష్ట్ర కార్యాలయం అధికారులు జెడి అవసరాన్ని గుర్తించి ప్రత్యేక జీవో తీసుకువచ్చి రాష్ట్ర కార్యాలయానికి బదిలీ చేశారంటే ఆయన పనితీరు ఎలా ఉందో అర్థమవుతుందని కొనియాడారు. అనంతరం జెడి మధుసూదన్ రావును అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పలు దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి జ్ఞాపికలు అందచేసి సన్మానించారు.